నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT
# కామారెడ్డి
ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY , NOVEMBER 5, 2023
KAMAREDDY
పేజీలు PAGES : 12



నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేస్తున్న పోచారం శ్రీనివాసరెడ్డి

## వాళ్ల కి అభ్యర్థులే కరువు

- ఇతర ప్రాంతాల నుంచి తెచ్చుకుంటున్న కాంగ్రెస్, బీజేపీ
- బాన్సువాడలో వేరేవాళ్లు వచ్చి ఏం చేస్తారు?
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- సెంటిమెంట్ కారులో వెళ్లి నామినేషన్ వేసిన సభాపతి
- తరలివచ్చిన అభిమానులు, బీఆర్ఎస్ శ్రేణులు

**బాన్సువాడ** బీఆర్ఎస్ అభ్యర్థిగా స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం తిమ్మాపూర్‌లోని శ్రీవేంకటేశ్వర స్వామి పాదాల చెంత నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. బాన్సువాడలోని జ్ఞానసరస్వతీ, అయ్యప్ప ఆలయాలను దర్శించుకున్నారు. అనంతరం తన సతీమణి పుష్పమ్మ ఎదురురాగా, పోచారం తన సెంటిమెంట్ కారులో ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేశారు. అనంతరం పలుచోట్ల ప్రచారం నిర్వహించారు.

– బాన్సువాడ, నవంబర్ 4

-వివరాలు 5 లో..

# విపక్షాల విలవిల..



- చేతులెత్తేసిన కాంగ్రెస్..
- కాడి వదిలేసిన కమలం
- పరేషాన్‌లో ఆ రెండు పార్టీలు
- ఎన్నికల ముందట తకరారు
- జంపింగ్ జపాంగ్‌లకు టికెట్లు
- పారాచూట్ నేతలపైనే ఆధారం
- ఇది బీజేపీ, కాంగ్రెస్ పార్టీల దుస్థితి
- ప్రజల్లోకి దూసుకెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ

**అభ్యర్థుల్లేక ఆగమాగం**



**ఎన్నికల వేడి** రాజుకుంది. నామినేషన్ల స్వీకరణ కూడా మొదలైంది. ప్రచార పర్వమూ జోరందుకుంది. నామినేషన్ల దాఖలుకు మరో ఐదు రోజుల గడువే మిగిలి ఉంది. కీలకమైన ఈ తరుణంలో ఆ రెండు పార్టీలు గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇప్పటికీ అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించలేదు. షెడ్యూల్ రాకముందు తెగ హడావుడి చేసిన కాంగ్రెస్, బీజేపీ.. సరిగ్గా నామినేషన్ల సమయానికి ఆగమాగమవుతున్నాయి. పోటీ చేయడానికి అభ్యర్థులే కరువైన తరుణంలో జంపింగ్ జపాంగ్‌లను నమ్ముకుంటున్నాయి. అధికార బీఆర్ఎస్ ప్రచారంతో ప్రజల్లోకి దూసుకుపోతుండగా, అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తి చేయలేని కాంగ్రెస్ ఎన్నికలకు ముందే 'చేతు'లెత్తేసింది. నిజామాబాద్ అర్బన్, కామారెడ్డి వంటి కీలక స్థానాల్లో ఇంకా క్యాండిడేట్లనే ప్రకటించలేదు. ఇక, కమలం పార్టీ కూడా ముందే కాడి వదిలేసింది. ఆ పార్టీకి బాన్సువాడ, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో అభ్యర్థులే దొరకని పరిస్థితి నెలకొంది.

– నిజామాబాద్, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)

వివరాలు 4 లో

## 15, 16 తేదీల్లో కేసీఆర్ ప్రచారం



శనివారం కోనాయిపల్లి వేంకటేశ్వర ఆలయంలో పూజలు చేసి బయటికి వస్తున్న సీఎం కేసీఆర్

## ఆశీర్వదించండి.. సేవకుడిగా పనిచేస్తా

బూర్గుపల్లిలో మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే షిండే



- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- జుక్కల్ అభ్యర్థి హన్మంత్ షిండే

-వివరాలు 2 లో..

## సీఎం నామినేషన్‌కు సర్వం సిద్ధం

- కోనాయిపల్లిలో పూజలు
- వేంకన్న ఆశీర్వాదం తీసుకున్న కేసీఆర్
- 9న కామారెడ్డిలో నామినేషన్ దాఖలు
- అదేరోజు భారీ బహిరంగ సభ నిర్వహణకు ఏర్పాట్లు

3